నమస్తే తెలంగాణ
నిజామాబాద్
5 | నిజామాబాద్, బుధవారం 12 జూన్ 2024 | NIZAMABAD

పోలీస్‌లైన్ పాఠశాలలో ధ్వంసమైన వేదిక

శిథిలావస్థకు చేరిన చంద్రశేఖర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల

పూర్తికాని 'ఆదర్శ' పనులు

ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, మరమ్మతులు చేయించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసింది. నిధులు సైతం విడుదల చేసింది. కానీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమో.. అధికారుల పర్యవేక్షణ లోపమో కానీ అసంపూర్తి పనులతో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నాయి. సాక్షాత్తు కలెక్టర్‌తోపాటు డీఈవో సైతం తనిఖీలు చేస్తూ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించినా నత్తనడకన సాగుతున్నాయి. కొన్ని పాఠశాలలను చూస్తుంటే తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. చెత్తాచెదారంతో పాటు పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఇంకా పూర్తికాలేదు. పలుచోట్ల ప్రహరీలు కూలిపోవడం, తలుపులు ధ్వంసమై కనిపిస్తున్నాయి. మరికొన్ని పాఠశాలలకు పైకప్పు కూడా వేయలేదు.

పోలీస్‌లైన్ పాఠశాలలో ధ్వంసమైన తరగతి గది తలుపు

- సమస్యలతో స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ బడులు
- అసంపూర్తిగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు
- యథేచ్ఛగా అనుమతిలేని ప్రైవేటు పాఠశాలల దందా
- పట్టించుకోని విద్యాశాఖ

నగరంలోని రాజీవ్‌నగర్ పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులు

కాసేపట్లో బడి గంట మోగనున్నది. పిల్లలు మళ్లీ బడిబాట పట్టనున్నారు. ఆటలు కట్టిపెట్టి పుస్తకాలతో కుస్తీ పట్టే సమయం వచ్చేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పాఠశాల తరగతి గది తలుపులు తెరుచుకోనున్నాయి. సెల్‌ఫోన్ గేమ్‌లు, మైదానాల్లో పరుగులు, వేసవి శిక్షణ శిబిరాల్లో బిజీగా గడిపిన పిల్లలను మళ్లీ స్కూళ్లకు పంపేందుకు తల్లిదండ్రులు రెడీ అయ్యారు. ఉత్సాహంగా, రెట్టించిన ఆసక్తితో పాఠశాలలకు వెళ్లేలా పిల్లలను మానసికంగా సిద్ధం చేశారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయి. ధ్వంసమైన తలుపులు వెక్కిరిస్తుండగా, శిథిలగోడలు భయపెడుతున్నాయి. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు నత్తనడకన సాగుతుండడం గమనార్హం.

సమస్యల స్వాగతం..

బడికి వేళాయె..

నేటి నుంచి తెరుచుకోనున్న స్కూళ్లు

ఖలీల్‌వాడి/ కామారెడ్డి, జూన్ 11: ఇవ్వాల్టి నుంచి మళ్లీ బడి గంట వినిపించనున్నది. వేసవి సెలవుల అనంతరం విద్యాసంస్థలు తెరచుకోనున్నాయి. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. దీంతో ప్రైవేటు స్కూళ్లలో చదివే పిల్లల తల్లిదండ్రులు ఒకరోజు ముందుగానే విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్స్, షూస్, పుస్తకాలు తదితర సామగ్రిని కొనుగోలు చేశారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ చేరుకుంటున్నాయి. ఇదిలా ఉండగా ఒక వైపు పాఠశాలలు పునఃప్రారంభమవుతుంటే ఉపాధ్యాయులు బదిలీలు, ఉద్యోగోన్నతుల ఘట్టంలో బిజీగా ఉన్నారు. ఫైళ్లు పట్టుకొని మండల, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల వెంట తిరుగుతున్నారు.

ప్రైవేటు గాలం.. పట్టించుకోని విద్యాశాఖ

ఉమ్మడి జిల్లాలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులకు గాలమేస్తున్నాయి. ఆకర్షణీయమైన ప్రకటనలు, కరపత్రాలు పంచుతూ అడ్మిషన్లు తీసుకుంటున్నాయి. వేలల్లో డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. కొన్ని పాఠశాలలు అయితే అనుమతులు లేకపోయినా పిల్లలను చేర్పించుకుంటున్నాయి. ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్స్, టై, బెల్టు, షూస్ తదితర వాటిని యథేచ్ఛగా విక్రయిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. జిల్లాలో విద్యా వ్యాపారం జోరుగా సాగుతున్నా.. సంబంధిత శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులు తల్లిదండ్రులతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు జీవో నంబరు 1 ప్రకారం గవర్నింగ్ బాడీ సమావేశాలు నిర్వహించి ఫీజులను నిర్ణయించాల్సి ఉంటుంది. సమావేశ తీర్మానాల ప్రకారం పాఠశాలలు నడుచుకోవాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో ఎక్కడా గవర్నింగ్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈ విషయంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదు. దీంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికారులను తమ చెప్పుచేతుల్లో ఉంచుకొని అధిక ఫీజులు, డొనేషన్లు పేరిట వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు సమాచారం. ఇదే విషయమై జిల్లా విద్యాశాఖ అధికారిని వివరణ కోరగా తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని సమర్థించుకోవడం గమనార్హం. తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు ఈ విషయంలో ఫిర్యాదు చేయడం లేదు. ఈ అంశాన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేటు యాజమాన్యాలు ఎంతో కొంత ముట్టజెప్పి తమ దందా కొనసాగిస్తున్నాయి. జిల్లాలో మొత్తం 600 వరకు ప్రైవేటు పాఠశాలలుండగా అనేక పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నవే. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

ఫిట్‌నెస్ తప్పనిసరి..

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించాలి. ఫిట్‌నెస్ ఉన్న బస్సులనే నడిపించాలి. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలకు 712 బస్సులు ఉండగా 450 బస్సులే ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తిచేసుకున్నాయి. మిగతా వాహనాలు త్వరగా పరీక్షలు చేయించుకోవాలి. లేకపోతే బస్సులను సీజ్ చేస్తాం.

- ఉమామహేశ్వర్ రావు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, నిజామాబాద్

అరుణవర్ణ శోభితం..

ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. మంగళవారం ఉదయం నుంచి నీలిమేఘాలతో కనిపించిన ఆకాశం సాయంత్రం మేఘావృతమై కనిపించింది. జిల్లా కేంద్ర దవాఖానపై నల్లని మేఘాలు కమ్ముకోగా.. అదే సమయంలో గంజ్‌లోని మార్కెట్ యార్డు ప్రాంతంలో ఆకాశం అరుణవర్ణంగా మారడం చూపరులను ఆకట్టుకున్నది.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్/ నిజామాబాద్

43 YEARS OF EXCELLENCE
NALANDA HIGH SCHOOL
NIZAMABAD. 99632 53400, 62811 93396
NURSERY, KINDERGARTEN to 10th STANDARD
Hearty Congratulations SSC 2023-24
Domala Meghana D/o. Domala Raja GPA 10
Yerla Sathwika D/o. Yerla Narayana GPA 10
Chintha Saathvik S/o. Chintha Manohar GPA 10
IIT FOUNDATION FROM 6th STANDARD
ADMISSIONS ARE OPEN
VEDIC MATHS
BUS FACILITY AVAILABLE
A ONE STOP DESTINATION FOR HAPPY LEARNING

Estd.1999 "Right Institution for a Bright Future" 94943 53414
VIVEKANANDA HIGH SCHOOL
Recognised by Govt.of T.S.
NURSERY TO X CLASS | Kanteshwar, Nizamabad
SSC Results 2023-24
Congratulation Successful Results
AAREEN GPA 9.7
MD.LUQMAN GPA 9.5
ADMISSIONS ARE IN PROGRESS
NO DONATION SILVER JUBILEE
25 YEARS SPECIAL

KIDS FUTURE SCHOOL
Gayathri Nagar, Nizamabad
ADMISSION IN PROGRESS
FOR THE ACADEMIC YEAR 2024 - 2025
Nursery to VII Class
96428 17788, 98662 75999
Robotics/Abacus
IIT and NEET foundation

మా పాఠశాలలో SSC - 2024లో 10/10 GPA సాధించిన విద్యార్థులు :
కుమారి అస్నా కైనాత్, కుమారి కార్తీక
GPA 9 ఆపై సాధించిన విద్యార్థిని, విద్యార్థులు 50% సాధించారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.
Our Alumini
HARDHIK REDDY
JEE. Adv. 2024
All India 402 Rank
Open Category
Ch. అన్నపూర్ణ కరస్పాండెంట్
పాతనేకర్ శ్రీనివాస్ డైరెక్టర్
అడ్మిషన్లు జరుగుచున్నవి
Nursery - 10th Class
Abhyasa towards perfection THE SCHOOL
Sreenagar Colony, Vinayaknagar, Nizamabad.
96769 58009, 81212 21269

ADMISSIONS ARE OPEN
పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న శుభసందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శుభాభినందనలు....
BUS FACILITY AVAILABLE
NURSERY to 10th STANDARD
దేవ శంకర్ కరస్పాండెంట్ & ప్రిన్సిపాల్
జ్ఞానోదయ హై స్కూల్
గ్రా॥ మంచిప్ప, మం॥మోపాల్, జి॥ నిజామాబాద్, సెల్: 97042 25053

NISHITHA INTERNATIONAL SCHOOL
Keep Your Kid's Bright Future In Better Hands!
Nizamabad's Best International School
CBSE Curriculum
AC School Bus
Smart AC Classrooms
Spacious Playground
International Teaching Methodologies
ADMISSIONS NOW OPEN NURSERY TO CLASS 6
FOR ENQUIRIES CALL:
+91 82308 99999 | +91 80960 00199
Amma Venture, Pangra, Nizamabad

HPS (WITH INTERNATIONAL STANDARDS)
NURSERY TO 10th CLASS
ADMISSIONS OPEN
-: AMENITIES :-
IIT Coaching
A/C Digital Class Rooms
Synthetic Courts
Well Trained Teachers
Well Equipped Labs
Turf Courts
Huge Campus
Library
Dance & Music
TURF FOOTBALL COURT
SYNTHETIC BASKETBALL AND VOLLEYBALL
CLAY KABADDI COURT
SYNTHETIC RUNNING TRACK
CLAY KHO KHO
Chandra Shekar Colony Main Road, Kanteshwar, Nizamabad
91336 67373, 96187 37373

BEST IIT & MEDICAL FOUNDATION SCHOOL IN NIZAMABAD.
WHAT MAKES US THE EPITOME OF EDUCATION IN NIZAMABAD.
A FUTURISTIC AND CAREER FOCUSED EDUCATION IN KOS
KOS Students into IIT & Medical
KOS HI-TECH Labs
KOS Sports facility
International Standard Infrastructure
Progressive Learning
Technology Intensive Education
World Class Robotics
Activity based learning from Day One
Adaptable learning environment
IIT & MEDICAL Foundation through IIT, NEET Staff
International Exposure by International Eminents in KOS
ALL UNDER ONE ROOF = KOS
KOS - A 360 DEGREE VISION ON EDUCATION WITH PERFECT IMPLEMENTATION
DAY SCHOLAR & HOSTEL
BUS FACILITY IS AVAILABLE
KAKATIYA OLYMPIAD SCHOOLS
Pragathi Nagar & Subash Nagar, Nizamabad. Contact : 9182029525, 9177556270